# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# దానియేలు మరియు కల మర్మము



**వ్రాసిన వారు**: Edward Hughes
**వివరించిన వారు**: Jonathan Hay
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**దత్తత చేసుకున్న వారు**: Mary-Anne S.

**కథ** 32 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu

రాజైన నెబుకద్నెజరు ఒక కలను కని ఎంతో కలత చెందాడు. దేవుని శక్తిచేత దానియేలు ఆ కలను కల భావమును చెప్పగలిగాడు.



1

దానియేలు రాజుతో "రాజా, తాము చూచుచుండగా ఒక గొప్ప ప్రతిమ మీకు కనబడింది కదా!" అని అన్నాడు.



2


దానియేలు ఆ కలను వివరించడం మొదలు పెట్టాడు. ఆ
ప్రతిమ యొక్క శిరస్సు (తల)
బంగారముతో
చేయబడినది.
3


దాని రొమ్ము మరియు
భుజములు వెండితో
చేయబడినవి.
4


దాని ఉదరము (కడుపు) మరియు తొడలు ఇత్తడితో చేయబడ్డాయి.
5


దాని పాదములలో కొంత భాగం
ఇనుముతోను మరి కొంత
భాగం మట్టితోను
చేయబడింది.
6


ప్రతిమను గూర్చి వివరించిన తర్వాత మిగతా కల భావమును దానియేలు
రాజుకు వివరించాడు.
7


"చేతి సహాయము లేకుండానే తీయబడిన ఒక
రాయి మీకు కనబడింది" అని దానియేలు
రాజుతో అన్నాడు.
8


"ఆ రాయి ఇనుము మట్టి కలిసిన ఆ ప్రతిమపై పడి తుత్తునియలుగా విరుగగొట్టింది."
9
"ఆ రాయి ఆ ప్రతిమను దంచి చెత్తవలె చేయగా అది గాలికి కొట్టుకుపోయింది." ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వ భూతలమంత మహా పర్వతమయింది "అని దానియేలు రాజుకు వివరించాడు."
10
సరిగ్గా తాను కనిన కలను దానియేలు ఇంత ఖచ్చితముగా ఎలా చెప్పగలిగాడని రాజు ఆశ్చర్యపడ్డాడు. దేవుడు మాత్రమే దానియేలుకు కలను కల భావమును తెలిపాడు కాబట్టి దానియేలు రాజుకు వివరించగలిగాడు. అప్పుడు దానియేలు రాజుకు కల భావమును వివరించసాగాడు.
11
దానియేలు రాజుతో "రాజా, పరలోకమందున్న దేవుడు తమకు రాజ్యమును అధికారమును బలమును ఘనతను అనుగ్రహించాడు" "మీరే ఆ బంగారు శిరస్సు" అని చెప్పాడు.
12
మరియు దానియేలు రాజుతో మీ రాజ్యము త్వరలో అంతరించిన తరువాత వెండి అనగా మీకంటే తక్కువైన రెండవ రాజ్యమొకటి లేస్తుంది.
KINGDOM 1
KINGDOM 2
KINGDOM 3
KINGDOM 4
13
ఇత్తడి మూడవ రాజ్యమునకు గురుతుగా ఉన్నది. ఇనుము మరియు మట్టి అనగా అది నాలుగవ రాజ్యమును సూచిస్తున్నది అని అన్నాడు.
KINGDOM 1
KINGDOM 2
KINGDOM 3
KINGDOM 4
14

చివరగా దానియేలు రాజుతో "ఆ దినములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును, దానికెన్నటికిని నాశనము కలుగదు" అని అన్నాడు.



15

దేవుడు మాత్రమే కల భావమును వివరించగలిగే శక్తిని దానియేలుకు అనుగ్రహించాడని రాజు గ్రహించి గొప్పబహుమానములు ఇచ్చి దానియేలును ఘనపరచాడు.



16



మొదటి మూడు రాజ్యములు గతించిపోయాయి.

నాల్గవ రాజ్యము తరువాత దేవుని రాజ్యము వస్తుంది.

17



త్వరలో మెస్సీయ భూమిపై తన పరిపాలనను ప్రారంభించబోతున్నాడు.

18

దానియేలు మరియు కల మర్మము

ఈ కథను మనము బైబిలులో

దానియేలు **2**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!